తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్: గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
హైదరాబాద్
సోమవారం
14 అక్టోబర్ 2024
సంపుటి : 02
సంచిక : 119
పేజీలు : 12
వెల రూ.5.00
Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## నేడు గ్రూప్-1పై హైకోర్టు తీర్పు

- కేసులపై ముగిసిన వాదనలు
- తీర్పును రిజర్వ్ చేసిన కోర్టు
- 21 నుంచి మెయిన్స్ నిర్వహణకు సిద్ధమవుతున్న టీజీపీఎస్సీ
- నేటి నుంచి హాల్‌టికెట్ల డౌన్‌లోడ్
- మెయిన్స్‌పై ప్రభావం పడుతుందా?

హైదరాబాద్,

గ్రూప్-1 ప్రిలిమ్స్‌కు సంబంధించి దాఖలైన పలు కేసులపై హైకోర్టు తుది తీర్పును సోమవారం వెలువరించనున్నది. ఆయా కేసుల్లో ఇప్పటికే విచారణను పూర్తిచేసిన హైకోర్టు తీర్పును సోమవారానికి రిజర్వు చేసింది. ఈ తీర్పు ఎవరికి అనుకూలంగా వస్తుందోనన్న -మిగతా 2 లో



## రేవంత్ పాలనలో రాజ్యాంగం ఖూనీ

- పట్నం మహేందర్ రెడ్డి చీఫ్ విప్ ఎలా?
- ఆయన మా పార్టీకి చెందిన ఎమ్మెల్సీ
- ఏ పార్టీవారికి విప్ జారీ చేస్తారు?
- చైర్మన్ బులెటిన్‌తో అనర్హతకు బలం
- గవర్నర్, సీఎస్‌కు లేఖరాస్తాం: హరీశ్
- కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకోలేదా?
- దీనికి మీరేం సమాధానం చెబుతారు
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కౌంటర్

హైదరాబాద్,

అధికార కాంగ్రెస్ రాజ్యాంగ నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందని, బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన పట్నం మహేందర్‌రెడ్డికి చీఫ్ విప్ పదవి ఎలా ఇస్తారని మాజీ మంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు. ఆదివారం శాసనమండలిలో ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. అనర్హత వేటు వేయాల్సిన కౌన్సిల్ చైర్మన్ స్వయంగా మహేందర్‌రెడ్డి చీఫ్ విప్‌గా ఎంపికైనట్లు బులెటిన్ ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. మండలి చైర్మన్ వద్ద మహేందర్‌రెడ్డిపై అనర్హత పిటిషన్ -మిగతా 2 లో



## ప్రొఫెసర్ సాయిబాబా కన్నుమూత

- నేడు మౌలాలిలోని ఇంటికి భౌతికకాయం
- అనంతరం గాంధీ మెడికల్ కాలేజీకి అప్పగింత

హైదరాబాద్, న్యూఢిల్లీ

ఢిల్లీ విశ్వవిద్యాలయం మాజీ ప్రొఫెసర్, పౌర హక్కుల ఉద్యమకారుడు జీఎన్ సాయిబాబా(58) హైదరాబాద్‌లో కన్నుమూశారు. దీర్ఘకాలికంగా అనారోగ్యంగా బాధపడుతున్న సాయిబాబాను వారం రోజుల క్రితం నిమ్స్‌లో చేర్చారు. చికిత్స పొందుతూ శనివారం రాత్రి 8.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. సాయిబాబా కోరిక మేరకు, ఆయన కుటుంబ సభ్యులు -మిగతా 2 లో

## తెలంగాణ సాధనకు స్ఫూర్తి అలయ్ బలయ్



- సీఎం రేవంత్ రెడ్డి
- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సహ ఐదు రాష్ట్రాల గవర్నర్లు హాజరు
- రాజకీయ నేతలు తమ భాషను మార్చుకోవాలి
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్

తెలంగాణ సాధనలో అలయ్ బలయ్ కీలక భూమిక పోషించిందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో హర్యానా గవర్నర్ దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన అలరుబలరు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు.తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధన ఆలస్యమైనప్పుడు రాజకీయ జేఏసీ ఏర్పాటుకు ఈ వేదిక స్ఫూర్తిగా ఉపయోగపడింది. జెండాలను, అజెండాలను పక్కనపెట్టి తెలంగాణ -మిగతా 2 లో



## గ్రీన్ ఎనర్జీ దిశగా ప్రపంచం అడుగులు

- రైతులు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు
- రైతుకు ప్రాధాన్యత కల్పిస్తూ బడ్జెట్‌లో రూ.73 వేల కోట్లు కేటాయింపు
- ఆయిల్‌ఫామ్ టన్ను గెలల రూ.20 వేలకు పైగా మద్దతు ధరకు కృషి
- అశ్వారావుపేటలో 2.5 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి

అశ్వారావుపేట

నేడు ప్రపంచం థర్మల్ విద్యుత్ నుంచి గ్రీన్ విద్యుత్ దిశగా మారుతున్నదని, రాబోయే ఆరేండ్లలో రాష్ట్రంలో దాదాపు 20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలోని రైతులు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో ఉన్న -మిగతా 2 లో



## అప్పు పుట్టలే.. రుణమాఫీ కాలే

- డిసెంబర్ 9 నాటికి పూర్తిచేస్తాం
- ఈ ఏడాది రెండో పంటకు రైతు భరోసా
- రైతు సదస్సులో మంత్రి తుమ్మల

అశ్వారావుపేట,

అప్పు పుట్టకపోవడం వల్లే రైతు రుణమాఫీ ప్రక్రియ ఆలస్యమైందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కాంగ్రెస్ అధినాయకురాలు సోనియాగాంధీ పుట్టిన రోజైన డిసెంబర్ -మిగతా 2 లో

## కేసీఆర్ రాకకు డిసెంబర్‌లో ముహూర్తం



- రేవంత్ దూకుడుకు హైడ్రా బ్రేక్?
- ధృతరాష్ట్ర కౌగిలిలో కమలనాథులు
- తరుముకొస్తున్న స్థానిక ఎన్నికలు
- సత్తా చాటాలని ఉవ్విళ్ళూరుతున్న క్షేత్రస్థాయి నేతలు

హైదరాబాద్,

కేసీఆర్ స్థానాన్ని భర్తీ చేయాలని ఆయన కుమారుడు, మాజీ మంత్రికే తారకరామారావు (కేటీఆర్) తాపత్రయపడుతున్నారనేది జగద్విదితమే! దానికోసం ఆయన నానా అవస్థలు పడుతున్నారు. ఆయనకు తోడు మరో మాజీ మంత్రి టీ హరీశ్‌రావు కూడా పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నారు. బీఆర్ఎస్ పక్షాన వీరిద్దరే ప్రస్తుత రాజకీయ యవనికపైన నిత్యం కనిపిస్తున్నారు. మరోవైపు ప్రస్తుత రాజకీయాల్లో కేసీఆర్ సమకాలీకులు ఎవరూ ప్రధానపార్టీల్లో లేరు. దీనితో ఆయన తనకన్నా -మిగతా 2 లో



## గతిశక్తితో విప్లవాత్మక మార్పులు

–మోడీ

న్యూఢిల్లీ :

పధానమంత్రి గతిశక్తి ప్రాజెక్టు గురించి ప్రధాని నరేంద్ర మోడీ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు. మౌలిక సదుపాయాలలో విప్ల వాత్మక మార్పు తీసుకు రావడమే లక్ష్యంగా గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్‌ను తీసుకొచ్చామని పేర్కొన్నారు. దీని ద్వారా దేశం అన్ని మౌలిక రంగాల్లో మరింత వేగంగా, సమర్ధవంతంగా అభివద్ధి చెందుతోందని అన్నారు. వివిధ ఆర్థిక ప్రణాళికలకు బహుళ-మోడల్ కనెక్టివిటీ మౌలిక సదుపాయాలను అందించడం కోసం -మిగతా 2 లో

# నేడు గ్రూప్-1పై హైకోర్టు తీర్పు

(మొదటి తరువాయి)

ఉత్కంఠ నెలకొన్నది. గ్రూప్-1 ప్రిలిమ్స్ ఫైనల్ 'కీ'లో తప్పులున్నట్టు తాము ఆధారాలతో సహా కోర్టుకు సమర్పించామని, కాబట్టి తమకు అనుకూలంగా తీర్పు వస్తుందని అభ్యర్థులు భావిస్తున్నారు. తెలుగు అకాడమీ పుస్తకాలు ప్రామాణికం కాదని, వికీపీడియా, గూగుల్ ఆధారంగా ఫైనల్ 'కీ'ని రూపొందించామని టీజీపీఎస్సీ హైకోర్టుకు తెలపడం వంటి అంశాలు తమకు అనుకూలంగా మారతాయని అభ్యర్థులు అంచనా వేస్తున్నారు.

గ్రూప్-1పై హైకోర్టులో 15కుపైగా కేసులు ఉన్నాయి. వీటిలో ఫైనల్ 'కీ'పై వేసిన కేసు అత్యంత కీలకమైనది. వీటితోపాటు ఎస్టీ రిజర్వేషన్లకు సంబంధించి జీవో-33పై దాఖలైన కేసు, గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి 503 పోస్టులు, కొత్త నోటిఫికేషన్‌లో అదనంగా చేర్చిన 60 పోస్టులకు కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారికి అవకాశం ఇవ్వాలన్న అంశంపై వేసిన కేసు, హైకోర్టు మళ్లీ రీ ఎగ్జామ్ నిర్వహించాలని ఆదేశించిన నేపథ్యంలో, పాత నోటిఫికేషన్‌ను రద్దుచేసి కొత్త నోటిఫికేషన్ ఇవ్వడంపై వేసిన కేసులపై కూడా తీర్పు రానున్నది. ఈ నెల 16న రిజర్వేషన్లపై వేసిన మరో మూడు కేసులు సైతం హైకోర్టు ముందు విచారణకు రానున్నాయి.



**-21 నుంచి గ్రూప్-1 మెయిన్స్**

ఈ నెల 21 నుంచి 27 వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగాల్సి ఉన్నది. అయితే, ఫైనల్ 'కీ'తో పాటు మరికొన్ని కేసులు మెయిన్స్‌కు ఆటంకంగా నిలుస్తున్నాయి. గ్రూప్-1పై ఉన్న కేసులు తేలే దాకా పరీక్షలను నిర్వహించొద్దని అభ్యర్థులు కోరుతున్నారు. అంతవరకు ఈ నెల 21 నుంచి జరగాల్సిన పరీక్షలను వాయిదావేయాలని డిమాండ్ చేస్తున్నారు. కానీ టీజీపీఎస్సీ మాత్రం పరీక్షలకు ఏర్పాట్లు చేస్తున్నది. ఒకవేళ కోర్టు తీర్పు అభ్యర్థులకు అనుకూలంగా వస్తే మాత్రం, గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను వాయిదా వేసే అవకాశం ఉంటుంది. కోర్టు తీర్పుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయడానికి కమిషన్‌కు కొంత సమయం పడుతుంది.

**-నేడు హాల్‌టికెట్ల విడుదల**

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల హాల్‌టికెట్లను టీజీపీఎస్సీ సోమవారం విడుదల చేయనున్నది. అభ్యర్థులు సోమవారం నుంచే తమ హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, పరీక్షకు ఒకరోజు ముందు అంటే ఈ నెల 21 వరకు హాల్‌టికెట్లు అందుబాటులో ఉంటాయని తెలిపింది. ఈ నెల 21 నుంచి 27 వరకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. అభ్యర్థులను మధ్యాహ్నం 12:30 గంటల నుంచి పరీక్షాకేంద్రాల్లోకి అనుమతిస్తారు. ఈ పరీక్షలకు 31,382 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు

# తెలంగాణ సాధనకు స్ఫూర్తి అలయ్ బలయ్

(మొదటి తరువాయి)

కోసం ఒక్కటయ్యేలా చేసింది. ఆర్‌ఎస్‌ఎస్ నుంచి ఆర్‌ఎస్‌యూ వరకు, కాంగ్రెస్ నుంచి కమ్యూనిస్టుల వరకు ఒక్కటై ప్రత్యేక రాష్ట్రం కోసం గళం విప్పారు అని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. తెలంగాణ సాధనలో కులాలకు, మతాలకు అతీతంగా సబ్బండ వర్గాలను ఐక్యం చేసి ముందుకు నడిపించిందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలకు అతి పెద్ద పండుగ దసరా. దసరా అంటే పాలపిట్ట, జమ్మి చెట్టు గుర్తుకు వస్తాయి. అలయ్ బలయ్ అంటే గుర్తుకు వచ్చేది బండారు దత్తాత్రేయ. రాజకీయాలకు అతీతంగా గౌరవించబడే దత్తాత్రేయ 19 ఏండ్లుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అంతరించిపోతున్న తెలంగాణ కళలను భావితరాలకు అందిస్తున్నారు. ఆ వారసత్వాన్ని దత్తాత్రేయ కూతురు విజయలక్ష్మి కొనసాగిస్తున్నారు. వాటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని సీఎం అభిప్రాయపడ్డారు.

**అలయ్ బలయ్ ఐక్యతకు ప్రతీక: గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

అలయ్ బలయ్ ఐక్యతకు ప్రతీకని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సూచికగా విజయదశమి పండుగను జరుపుకుంటారన్నారు. అదే స్ఫూర్తితో ఈ కార్యక్రమం మరింత ముందుకు సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు మాట్లాడుతూ అందరూ కలిసి మెలిసి ఉండాలన్న సంకల్పమే అలయ్ బలయ్ కార్యక్రమమని తెలిపారు. సమాజంలో ఐక్యతా స్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. హర్యానా గవర్నర్ దత్తాత్రేయ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలిసిమెలిసి ఉండాలని అభిప్రాయ పడ్డారు. అభివృద్ధిలో రెండు రాష్ట్రాలు దేశంలో నెంబర్‌వన్‌గా నిలవాలన్నారు. మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్. విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే ఈ వేడుకను ఒక్క హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలు, ముఖ్య పట్టణాలకు విస్తరింప జేయాలని సూచించారు. ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్న ఈ వేడుక భవిష్యత్‌లో మరింత ఆదరణ పొందాలని ఆకాక్షించారు. ఉత్తరాఖండ్ గవర్నర్ గుర్మిత్ సింగ్, మేఘాలయ గవర్నర్ విజయ్ శంకర్, రాజస్థాన్ గవర్నర్ హరిభౌ కిషన్‌రావ్ బాగ్డే తమ సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా కళాకారుల సంప్రదాయ నృత్యాలు, కోలాటం ఆకట్టుకున్నాయి. పోతురాజుల విన్యాసాలు, హైదరాబాదీ సంప్రదాయ వాయిద్య సంగీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గతానికి భిన్నంగా రాష్ట్రంలోని చేతి వృత్తులైన చేనేత, కమ్మరి, కుమ్మరి, వండ్రంగి తదితర వృత్తుల స్టాళ్లను ఏర్పాటు చేశారు. శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మంత్రి పొన్నం ప్రభాకర్, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో పాటు వివిధ పార్టీల నుంచి పలువురు నేతలు హాజరయ్యారు. బీజేపీ నుంచి డికే అరుణ, ఈటల రాజేందర్, లక్ష్మణ్, కాంగ్రెస్ నుంచి పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్‌గౌడ్, వి.హన్మంతరావు, కె.కేశవరావు, బీఆర్‌ఎస్ నుంచి మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాసగౌడ్, మాజీ ఎంపీ వినోద్‌కుమార్, టీజేఎస్ ఎమ్మెల్సీ ప్రొ.కోదండ రాం, మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య, ఏపీ మంత్రి సత్యకుమార్ పాల్గొన్నారు.

**దారి తప్పుతున్న రాజకీయాలు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

రాష్ట్రంలో రాజకీయాలు దారితప్పుతున్నాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలప్పుడు రాజకీయాలు, తర్వాత పేద ప్రజల సంక్షేమంపై దృష్టి పెట్టాలి. కానీ ప్రస్తుతం తెలంగాణలో అది లోపించింది. గత కొన్నాళ్లుగా రాజకీయ పార్టీల మధ్య దూషణల పర్వం కొనసాగుతోంది. నేతలు మాట్లాడుతున్న భాషను ప్రజలు అసహ్యించుకుంటున్నారు. ఇప్పటికైనా వారు తమ తీరును మార్చుకోవాలి. దసరా సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ అలయ్ బలయ్ ద్వారానైనా వారిలో మార్పు రావాలని కోరుకుంటున్నా అని వ్యాఖ్యానించారు.

# కేసీఆర్ రాకకు డిసెంబర్‌లో ముహూర్తం

(మొదటి తరువాయి)

వయసులో, అనుభవంలో చిన్నవాళ్లయిన ఇతరపార్టీల నేతలతో విమర్శలు, నిందలు పడాల్సి వస్తున్నది. దీన్ని భరించలేకే కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు ముఖం చాటేస్తున్నారని చెప్తున్నారు. కానీ బీఆర్‌ఎస్ నేతలు మాత్రం అధికార కాంగ్రెస్‌పార్టీకి ఓ ఏడాది గడువు ఇచ్చాక, పరిపాలన చూసి, అప్పుడు తమ అగ్రనేత జనంలోకి వస్తారని ప్రచారం చేసుకుంటున్నారు. ఈ ఏడాది డిసెంబర్ 7వ తేదీతో కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఏ రేవంత్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తవుతుంది. ఈ ఏడాదికాలంలో ప్రభుత్వ వైఫల్యాలను జనంలో ఎండగట్టేందుకు డిసెంబర్ 8 నుంచి 15వ తేదీ లోపు రాష్ట్ర వ్యాప్తంగా కనీసం నాలుగు అతిపెద్ద బహిరంగసభల్ని ఏర్పాటు చేసి, కేసీఆర్ 'గర్జన'ను వినిపించాలని బీఆర్‌ఎస్ నేతలు భావిస్తున్నారు. ఫాంహౌస్‌లో తనను కలిసిన నేతలతో కేసీఆర్ కూడా ఇదే తరహా సిగల్స్ ఇస్తున్నట్టు సమాచారం. అయితే కాంగ్రెస్ శ్రేణులు దీన్ని కొట్టిపారేస్తున్నాయి. కేసీఆర్ శకం ముగిసినట్టే అని ప్రచారం చేస్తున్నారు. బీఆర్‌ఎస్‌పై మరింత పట్టు సాధించేందుకు మాజీ మంత్రి కేటీఆర్ అష్టకష్టాలు పడుతున్నారని చెప్తున్నారు. ఇప్పుడు ఆపార్టీకి పెద్ద దిక్కులుగా కేటీఆర్, హరీశ్‌రావు మాత్రమే మిగిలి ఉన్నారనీ, కేసీఆర్ కేవలం ఉత్సవ విగ్రహమేనని విమర్శలు చేస్తున్నారు. మరికొందరు ఎమ్మెల్యేలు, మంత్రులైతే అసలు కేసీఆర్ బతికే ఉన్నారా%ౌ%అని లేని సందేహాలను ప్రజలకు కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. హైడ్రా పేరుతో ప్రభుత్వం చేపట్టిన పనులకు సర్వత్రా వ్యతిరేకత వ్యక్తమైన విషయం తెలిసిందే. తమ లక్ష్యాన్ని సమర్థించుకొనేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా, ఈ విషయంలో మాత్రం ప్రజలు ఆయన్ని విశ్వసించే పరిస్థితులు క్షేత్రస్థాయిలో కనిపించట్లేదు. రైతు రుణమాఫీలోనూ కాంగ్రెస్ సర్కారుకు అనేక చిక్కుముడులు పడుతూనే ఉన్నాయి. క్రమంగా ఆపార్టీపై, రేవంత్‌రెడ్డి నాయకత్వంపై ప్రతిపక్షాలు దాడిని పెంచాయి. రైతు రుణమాఫీ కాగానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని భావించిన ప్రభుత్వం ఇప్పుడు కొద్దిగా వెనుకంజ వేస్తున్నట్టు కనిపిస్తున్నది. అయితే రాష్ట్ర ఎన్నికల సంఘం మాత్రం కచ్చితంగా అక్టోబర్ చివరి వారం లేదా నవంబర్ రెండో వారంలోపు స్థానిక ఎన్నికల్ని నిర్వహించకతప్పదని తేల్చిచెప్తున్నది. ఆ మేరకు ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని రాజకీయపార్టీల నేతలతోనూ సమావేశాలు నిర్వహించింది. వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను సిద్ధం చేయాలని అధికారుల్ని ఆదేశించింది. బీసీ రిజర్వేషన్ల ఖరారుపై కూడా ఎన్నికల సంఘం స్పష్టమైన వైఖరినే ప్రకటించింది. రిజర్వేషన్ల ఖరారు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిదనీ, ఎన్నికల షెడ్యూల్ ప్రకటించేలోపు ఆ జాబితా ఇస్తే, అమలు చేస్తామనీ, లేకుంటే పాతపద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించేస్తామని తేల్చిచెప్పింది. దీనితో స్థానిక సమరం దాదాపు ఖాయంగానే కనిపిస్తున్నది.

ఈ దశలో బీఆర్‌ఎస్ క్షేత్రస్థాయిలో పార్టీని పటిష్టం చేసుకోవడంపై దృష్టిసారించింది. ఆపార్టీ ప్రజాందోళనల్ని తాజాగా జిల్లాలకు విస్తరింపచేసింది. ఈ రేస్‌లో తామెక్కడ వెనుకబడి పోతామో అని భావిస్తున్న బీజేపీలో నేతల మధ్య అనైక్యత, ఆధిపత్యధోరణి పార్టీ శ్రేణులకు తలనొప్పిగా మారింది. చివరకు ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జీ కిషన్‌రెడ్డి 'పార్టీలో నా మాటే ఫైనల్' అని పత్రికాముఖంగా చెప్పుకొనే స్థితికి దిగజారింది. పార్టీలో పెద్ద తలలుగా ఉన్న డాక్టర్ కే లక్ష్మణ్ ప్రస్తుతం 'టచ్ మీ నాట్' అనే ధోరణిలోనే వ్యవహరిస్తున్నారు. ఇక బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వరరెడ్డి తనకు పార్టీలో ప్రాధాన్యత ఇవ్వట్లేదనీ, పార్టీ ఆఫీసులో మాట్లాడాలంటే, అనుమతి తీసుకోవాలని చెప్తున్నారని వాపోతున్నారు. దీనితో ఆయన అసెంబ్లీ ప్రాంగణంలోని బీజేపీ శాసనసభాపక్ష కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్నారు. మరో కేంద్రమంత్రి, బీజేపీ మాజీ అధ్యక్షుడు బండి సంజరు తన దూకుడు మాత్రం తగ్గించట్లేదు. జనంలోకి హిందుత్వ అజెండాను చొప్పించే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. అంత దూకుడు వద్దని పార్టీ అధినేత జీ కిషన్‌రెడ్డి చెప్తున్నా%ౌ%'డోంట్ కేర్' అంటూ నోటికొచ్చిన మాటలు మాట్లాడుతూనే ఉన్నారు. ఇక మరో ఎమ్మెల్యే రాజాసింగ్%ౌ%తాను పార్టీలో సీనియర్ అయినా పట్టించుకోవట్లేదని వేరు కుంపటి పెట్టుకొని, తనగోల తాను పడుతున్నాడు. దీంతో పార్టీని ఏకతాటిపైకి తేవడం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి తలనొప్పిగా మారింది.

# ప్రొఫెసర్ సాయిబాబా కన్నుమూత

(మొదటి తరువాయి)

భౌతికకాయాన్ని గాంధీ మెడికల్ కాలేజీకి అప్పగించనున్నట్టు కుటుంబ సభ్యులు ప్రకటించారు. ఇప్పటికే సాయిబాబా కండ్లను ఎల్వీప్రసాద్ కంటి ఆసుపత్రికి దానం చేసినట్టు తెలిపారు. మృతదేహాన్ని నిమ్స్ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. సోమవారం ఉదయం ఎనమిది గంటలకు ఆయన భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులు తీసుకుంటారు. అక్కడి నుంచి తొమ్మిది గంటలకల్లా నగరంలోని గన్‌పార్క్ దగ్గర తీసుకెళతారు. అక్కడ దాదాపు పావుగంటపాటు ఉంచనున్నారు. అనంతరం 10 గంటలకు మౌలాలి కమాన్ దగ్గరలోని జవహర్‌నగర్‌లోని శ్రీనివాసా హైట్స్ అపార్ట్‌మెంటుకు చేరుస్తారు. అక్కడ మధ్యాహ్నం రెండు గంటల వరకు ప్రజల సందర్శనార్థం ఉంచుతారు. అ తర్వాత రెండున్నర గంటలకు ప్రదర్శనగా బయలుదేరి సికింద్రాబాద్‌లోని గాంధీ మెడికల్ కాలేజీకి తీసుకొస్తారు. శ్రద్ధాంజలి అర్పించాలనుకున్నా వారంతా ఆయా ప్రాంతాల్లో ఎక్కడికైనా రావచ్చని సాయిబాబా కుటుంబ సభ్యులు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. 90 శాతం అంగవైకల్యంతో వీల్‌చైర్‌కే పరిమితమైన సాయిబాబా, మావోయిస్టులతో సంబంధాలున్నాయన్న ఆరోపణపై ఆయనతోపాటు మరో ఐదుగురికి మహారాష్ట్ర గడ్చిరోలి ట్రయల్‌కోర్టు జీవితఖైదు విధించడంతో 2017 నుంచి దాదాపు దొమ్మిదేండ్లపాటు నాగ్‌పూర్‌జైల్లోనే ఉన్నారు. అంతకుముందు కూడా ఆయన 2014 నుంచి 2016 వరకు జైలు శిక్ష అనుభవించి బెయిల్‌పై విడుదలయ్యారు.

# అప్పు పుట్టలే.. రుణమాఫీ కాలే

(మొదటి తరువాయి)

9నాటికి రుణమాఫీ పూర్తి చేస్తామని ప్రకటించారు. భద్రాద్రి జిల్లా అశ్వారావుపేటలోని పామాయిల్ ఫ్యాక్టరీలో ఆయిల్‌పాం సాగుపై శనివారం నిర్వహించిన రైతు అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా రుణమాఫీ పూర్తికాకపోవడానికి రుణం లభించకపోవడమే కారణమని తెలిపారు. డిసెంబర్ 9 నాటికి రుణమాఫీ పూర్తి చేస్తామని చెప్పారు. గత డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఈ ఏడాది డిసెంబర్ 9 వరకు రుణమాఫీ పూర్తి చేస్తామని మంత్రి చెప్పడంతో రైతులు తీవ్ర నిరాశ చెందుతున్నారు. పైగా అప్పు తీర్చడం కోసం అప్పు పుట్టలేదని చెప్పడంతో రుణమాఫీ ఎగ్గొడుతారనే అనుమానాలు వ్యక్తంచేశారు. రుణమాఫీ ఇక మాఫీయేనా..? అని రైతులు గుసగుసలలాడుకున్నారు. ఇదిలా ఉంటే, తమ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకుంటున్న సందర్భంలో రైతుభరోసా పథకాన్ని అమలు చేస్తామని మంత్రి తెలిపారు. ఈ ఏడాది రెండో పంట కాలంలో రైతులకు 'రైతు భరోసా' అందిస్తామని హామీ ఇచ్చారు. ఇందుకోసం ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్‌రావు కసరత్తు వేగవంతం చేస్తున్నారని వివరించారు.

# గతిశక్తితో విప్లవాత్మక మార్పులు

(మొదటి తరువాయి)

గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ (పిఎంజిఎస్ -ఎన్‌ఎంపి)ను 2021, అక్టోబర్ 13న అమల్లోకి తీసుకువచ్చారు. దీనిని ప్రారంభించి మూడేళ్లయిన సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ గతిశక్తి దేశంలోని రైల్వే, రోడ్లు, ఓడరేవులు, జలమార్గాలు, విమానాశ్రయాలు, లాజిస్టిక్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి వాటి అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. మరిన్ని నూతన ఆవిష్కరణలను సైతం ప్రోత్సహిస్తోందని తెలిపారు.

# రేవంత్ పాలనలో రాజ్యాంగం ఖూనీ

(మొదటి తరువాయి)

పెండింగ్‌లో ఉందని, ట్రైబ్యునల్ చైర్మన్‌గా దాని మీద నిర్ణయం తీసుకోవాలని, ఇలాంటి సమయంలో అధికారపార్టీ చీఫ్‌విపగా అదే కౌన్సిల్ చైర్మన్ బులిటెన్ ఎలా జారీ చేస్తారని ప్రశ్నించారు. దాన్ని పరిష్కరించకపోగా.. ఇప్పుడు మండలి చీఫ్‌విపగా ఆయన్ను నియమిస్తూ చైర్మన్ ఇచ్చిన బులెటిన్ అనర్హత పిటిషన్‌కు మరింత బలం చేకూర్చిందని, దీన్నికూడా అనర్హత పిటిషన్‌లో సాక్ష్యంగా చేరుస్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి హయాంలో రాజ్యాంగం ఎలా ఖూనీ జరుగుతుందనే దానికి ఇదొక ఉదాహరణ అని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీని కాంగ్రెసలో చేర్చుకొని చీఫ్ విప్ పదవి ఇవ్వడంపట్ల అభ్యంతరం వ్యక్తంచేశారు. బిల్‌పాస్ చేయించడం, ప్రభుత్వ బిజినెస్ జరిగేలా చూడాల్సిన బాధ్యత చీఫ్ విప్‌దని, అలాంటప్పుడు ఆయన ఎవరికి విప్ జారీచేస్తారు? అధికార పార్టీ సభ్యులకా? ప్రతిపక్ష పార్టీ సభ్యులకా? అని నిలదీశారు.

# గ్రీన్ ఎనర్జీ దిశగా ప్రపంచం అడుగులు

(మొదటి తరువాయి)

ఆయిల్‌పామ్ కర్మాగారం సొంత అవసరాలకు రూ.36.5 కోట్లతో నిర్మించిన 2.5 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని శనివారం మంత్రులు తుమ్మల, పొంగులేటితో కలిసి భట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతుల కోసం ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సును భట్టి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన రైతులు ఆయిల్‌పామ్ సాగుపై అడిగిన సందేహాలను మంత్రులు, అధికారులు నివృత్తి చేశారు. అనంతరం భట్టి మాట్లాడుతూ.. ప్రతి పైసా ప్రజల కోసం ఖర్చు చేస్తూ ప్రతి కుటుంబంలో వెలుగులు నింపేలా ప్రభుత్వం పనిచేస్తున్నదని తెలిపారు. విజయదశమి రోజు రైతుల సంక్షేమానికి పనిచేసే ఆయిల్ ఫెడ్ కంపెనీ బయో మాస్ ప్లాంట్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీలో గెలలు గానుగ పట్టే క్రమంలో వచ్చే ఉప ఉత్పత్తి అయిన గెలలు పీచు(చెత్త)తో 2.5 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ప్లాంట్ నిర్మించుకున్నట్టు చెప్పారు. రైతుల సంక్షేమం కోసం వ్యవసాయ శాఖకు రూ.73 వేల కోట్లు కేటాయించినట్టు తెలిపారు. రైతులకిచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రూ.2 లక్షల రుణమాఫీ కోసం రూ.18 వేల కోట్లతో చేశామని, మిగిలిన రైతులకు కూడా త్వరలో మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. ఇటీవల కురిసిన వర్షాలతో వరదలు ముంచెత్తడంతో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం సైతం అందజేశామని గుర్తు చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గతంలో ఈ ఆయిల్ ఫెడ్ ఫ్యాక్టరీ అమ్మడానికి చాలా మంది ప్రయత్నించారని, రైతులకు లాభాలు అందించే ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని అమ్మకుండా ఉంచేందుకు తాను కృషి చేశానని అన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# ఈ రోడ్డు గుండా ప్రయాణించే ప్రయాణికులు ఆదమరిస్తే అనంత లోకాలకే

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం నుండి వలిగొండకు వెళ్లే రోడ్డుకు అక్కడక్కడ తారు తేలిపోయి గుంతల మాయమై ప్రమాదాలు జరుగుతున్నను ఈ రోడ్డును బాగు చేయించలేకపోవడంతో ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ రోడ్డును బాగు చేయించాలని ఈ రోడ్డు గుండా ప్రయాణిస్తున్న ప్రయాణికులు కోరుతున్నారు. ఈ రోడ్డు రెండు అసెంబ్లీ నియోజకవర్గాలను కలుపుకొని ఉంది. ఆలేరు మరియు భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గాల్లో భాగంగా ఉంది. ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మరియు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరిధిలోకి ఈ రోడ్డు వస్తుంది. ఇద్దరు ఎమ్మెల్యేలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ రోడ్డును బాగు చేయించాలని ఈ రోడ్డును కలిగి ఉన్న గ్రామాల ప్రజలు ప్రభుత్వానికి అధికారులకు ఎమ్మెల్యేలకు పత్రికముగా ఆత్మకూరు(ఎం)మండలంలోని తిమ్మాపురం గ్రామస్తులు మరియు వలిగొండ మండలంలోని మునగాల తుర్కపల్లి గ్రామస్తులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆత్మకూరు(ఎం) మండలంలోని తిమ్మాపురం ఎక్స్ రోడ్డు వద్ద తిమ్మాపురం వైపు వెళ్లే రోడ్డుకు ఏర్పడిన గుంతలు ప్రమాదకరంగా ఉన్నాయి. ఈ రోడ్డు గుండా ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు ఏన్నో సార్లు పడి గాయాలైన వారు చాలామంది ఉన్నారు. అలాగే తిమ్మాపురం మిషన్ భగీరథ ట్యాంక్ సమీపంలో





**-ఈ రోడ్డును బాగు చేయించాలి**
**కౌకుంట్ల మధుసుధన్ రెడ్డి**

బునాదిగాని కాలువపై నిర్మించిన బ్రిడ్జికి ఇరువైపులా ఏర్పడిన గుంతల వలన రాత్రిపూట ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులు పడి గాయాలయ్యాయని తిమ్మాపురం గ్రామ ప్రజలు తెలిపారు. తిమ్మాపురం తుర్కపల్లి గ్రామాల మధ్యన తారు లేకుండా పోయి కంకర తేలి కనిపిస్తుంది.మరియు గుంతలుపడినవి. ప్రయాణించడానికి ఇబ్బందికరంగా ఉంది. కంకర తేలి అక్కడక్కడా గుంతలు ఏర్పడి ద్విచక్ర వాహనాలు ఆటోలు కార్లలో ప్రయాణిస్తున్న వారికి ప్రమాదాలు జరిగిన సంఘటనలు చాలా ఉన్నాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రోడ్లు బాగుచేయలేదు. కనీసం ఈ కాంగ్రెసు ప్రభుత్వములోనైనా రోడ్లు బాగు చేసి ప్రయాణికులకు ప్రాణాలు కోల్పోకుండా నైనా కాపాడి ఈ రోడ్డు గుండా ప్రయాణించే వారికి ప్రాణాలను కాపాడినవారు అవుతారని ప్రజాప్రతినిధులను అధికారులను ప్రజలు ప్రయాణికులు కోరుకుంటున్నారు.ఈ రోడ్డుపై అక్కడక్కడా తారు తేలిపోయి గుంతలు ఏర్పడి ప్రయాణించాలంటే వాహనదారులు భయపడుతు ప్రయాణిస్తున్నారు. ఈ రోడ్డును డబల్ రోడ్డుగా మార్చినచో చౌటుప్పల్,భూదాన్ పోచంపల్లి, వలీగొండ మండలా నుండి ఆత్మకూరు(ఎం),మోత్కుర్, గుండాల, జనగామ, పుణ్యక్షేత్రం జీడికల్, గుండాల మండలాలకు చెందిన ప్రయాణికులకు దగ్గరి దారిగా ఉంటుంది. అధికారులు, ఎమ్మెల్యేలు చోరవ తీసుకుని ఈ రోడ్డును బాగు చేయించాలని మరియు డబల్ రోడ్డుగా మారుస్తే వాహనదారులకు, ప్రయాణికులకు మెరుగైన ప్రయాణానికి అనువుగా ఉంటుంది.

## వ్యవసాయ క్షేత్రంలో జమ్మి పూజా చేసిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో దసరా పండుగ సందర్భంగా శనివారం రోజు ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ తన వ్యవసాయ క్షేత్రంలో జమ్మి పూజ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు సుఖఃసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని జమ్మి పూజ సందర్భంగా దుర్గామాతను ప్రార్థించినట్లు తెలిపారు.

## మృతుడు కోరుకొప్పుల సత్తయ్య కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం అందచేత కేహేచ్ఛఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరీదీప్ రెడ్డి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గీత కార్మికుడు కోరుకొప్పుల సత్తయ్య శుక్రవారం రోజున మరణించారు. ఆయన కుటుంబానికి కేహేచ్ఛఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరీదీప్ రెడ్డి ఆధ్వర్యంలో 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉప్పల మత్స్యగిరి, కూరెల్ల నాగయ్య, ఉప్పల నాగరాజు, ఎల్లంకి శంకర్, శ్రీరామోజి నవీన్, గడ్డం సురేష్, గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## 68వ బుద్ధ పరిపూర్ణ అశోక విజయదశమి వేడుకలు

**-ఘనంగా నిర్వహించిన నాంచారిపేట గ్రామస్తులు**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం నాంచారిపేట గ్రామంలో శనివారం రోజు 68వ బుద్ధ పరిపూర్ణ అశోక విజయదశమి పండుగను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గంధమల్ల నరేష్ సామ్రాట్ మాట్లాడుతూ అశోకుడు రాజ్యాంగ విస్తరణలో భాగంగా కలింగులపై దండయాత్ర చేయడం జరిగింది. ఆ యుద్ధంలో వేలమంది చనిపోవడం జరిగింది. లక్షకు పైగా శతగాత్రులు అయ్యారు. ఆ మరణ హెూమం సృష్టించిన యుద్ధంలో నెత్తురు ఏరులై పారుతుంటే చూసి చెలించి పోయిన అశోకుడు ఖడ్గం వదిలేసి శాంతి స్థాపనకై బౌద్ధ మతాన్ని స్వీకరించడం జరిగింది. బుద్ధుడు బోధించిన అష్టంగా మార్గాన్ని రాజ్యం మొత్తం విస్తరింపచేసి రాజ్యంలోని ప్రజలందరినీ తన పిల్లలని ప్రకటించాడు అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## తిమ్మాపురం గ్రామంలో ఘనంగా దసరా పండుగ ఉత్సవాలు

**-భారీఎత్తున పాల్గొన్న గ్రామస్తులు**





**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలోని గ్రామాల్లో ప్రజలు దసరా పండుగ ఉత్సవాలను శనివారం రోజు ఘనంగా నిర్వహించారు. తిమ్మాపురం గ్రామంలో నడిబొడ్డున ఉన్న హనుమాన్ దేవాలయం నుంచి గ్రామస్తులు ఆటపాటలతో చప్పట్లతో ఊరేగింపుగా తుర్కపల్లి బాటకు సాకరబావి వద్ద ఉన్న జమ్మి చెట్టు దగ్గరకు భారీగా బయలుదేరి వెళ్లి జమ్మి చెట్టుకు పూజలు చేసి జమ్మి పత్రి తీసుకుని మరలా ఊరేగింపుగా చప్పట్లతో ఆటపాటలతో హనుమాన్ దేవాలయం వద్దకు చేరుకుని శ్రీ రామా భక్త హనుమానును పూజించి ఆలయం ఆవరణలో భక్తి శ్రద్ధలతో భజనలు, బతుకమ్మ ఆటలు పాటలతో ఆడిన గ్రామస్తులు. అనంతరం ప్రసాదం వితరణ నిర్వహించిన తర్వాత జమ్మి ఆకులను ఒక్కరికీ ఒక్కరూ పెట్టుకుని నమస్కారాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో మహిళలు, యుత్, గ్రామస్తులు,భవాని భక్తులు, దసరా పండుగ నిర్వహకులు పాల్గొన్నారు.

## వచ్చే స్థానిక ఎన్నికల్లో పారుపల్లి గ్రామంలో బిజెపి అభ్యర్థిని గెలిపిస్తే చేయబోయే బిజెపి గ్రామ ఎన్నికల మేనిఫెస్టో

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పారుపల్లి గ్రామం ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలుపుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని గెలిపిస్తే గ్రామంలోని ఈ క్రింద పేర్కొన్న సమస్యలు పరిష్కరిస్తామని ప్రజలకు మేనిఫెస్టోలో తెలియజేసారు.

1)ఉచిత తాగునీరు అందిస్తాం.

2)మన గ్రామంలో సంపూర్ణ మద్యపానం నిషేధిస్తాం. 3)అత్యవసర సమయంలో ఆపదలో ఆదుకోవడం కోసం అంబులెన్స్ ఏర్పాటు చేస్తాం. 4) ప్రతి ఆడపిల్ల పెళ్ళికి కానుక అందజేస్తాం. 5)మన గ్రామంలో గతంలో ఏడవ తరగతి వరకు ఉన్న పాఠశాలను ప్రైవేట్ స్కూళ్ల దీటుగా ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేస్తాం. 6)స్వర్గపురి రథం మరియు ప్రిజేర్ బాక్స్ మరియు అంత్యక్రియలు ఖర్చుకు 5000 రూపాయలు అందజేస్తాం. 7)బొడ్రాయి పండుగ గ్రామ దేవతల పండుగ దేవాలయాల నిర్మా ణం చేస్తాం. 8)ప్రతి పౌరుడికి 18 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల లోపు వారికి రెండు లక్షల బీమా సౌకర్యం కల్పిస్తాం. 9)కేంద్ర ప్రభుత్వం నుండి అత్యధిక నిధులుతెచ్చి రోడ్లు డ్రైనేజ్ వీధి దీపాలు ప్రతి గల్లీకి ఏర్పాటు చేస్తాం. 10)గ్రామంలో పశు వైద్యశాలలో ప్రతిరోజు డాక్టర్ ఉండేలాగా మందులు అందుబాటులో ఉంచే విధంగా కృషి చేస్తాం.అని పారుపల్లి గ్రామ భారతీయ జనతా పార్టీ గ్రామ శాఖ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

## వర్టూర్ గ్రామ పంచాయతీ కార్మికులకు దసరా పండుగ సందర్భంగా దుస్తులు పంపిణి

**-పంపిణీ చేసిన సుదగాని ఫౌండేషన్ చైర్మన్ సుదగాని హరి శంకర్ గౌడ్**





**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం వర్టూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్మికులకు దసరా పండుగ సందర్భంగా సుదగాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణి చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ ,మాజీ సర్పంచ్ సుదగాని సత్తమ్మ రాజయ్య గౌడ్ల చేతుల మీదుగా గ్రామ పంచాయతీ కార్మికులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సుదగాని రామదాసు గౌడ్ , నెమ్మని సుబ్రహ్మణ్యం , వై రాజిరెడ్డి ,మాధవ రెడ్డి , వై వెంకట్ రెడ్డి , గువ్వ ఎల్లయ్య , తిరుపతి , పల్లె మైసయ్య , కాదూరి శ్రీను , పల్లె నరేష్ , కె.అశోక్ , కె నర్సింహ్ములు , పల్లె మహేందర్ , పల్లె మైసయ్య , జనగాం బాలయ్య , నోముల రమేష్ , కర్రె శ్రీను , కొత్త క్రిష్ణ , గువ్వ మల్లయ్య , పల్లె మల్లయ్య, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## పల్లెపాడ్ గ్రామంలో దసరా పండుగ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తరంగాలు, ఆలేరు ఆర్సీ** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపాడ్ గ్రామంలో దసరా పండుగ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. దసరా పండుగ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన ఊరేగింపులో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో కలయ తిరుగుతూ గ్రామ సమస్యలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని గ్రామస్థులు మండల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా కోలాటం డప్పు చప్పులతో స్వాగతం పలికారు. ఆ తర్వాత గుర్జు వద్ద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేశారు. గతంలో అదే జెండా కార్యక్రమంలో గ్రామ ప్రజలు మీరు ఎమ్మెల్యేగా గెలవాలని కోరగా ఇప్పుడు ఎమ్మెల్యేగా గెలిచి జెండా పండుగలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## దసరా సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో ఆలాయి బలాయి కార్యక్రమం



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో విజయదశమి దసరా పండుగ సందర్భంగా నిర్వహించిన "ఆలాయి బలాయి"కార్యక్రమంలో పాల్గొన్న మోటకొండూరు మండల కాంగ్రెసు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్, మాజీ మండల అధ్యక్షులు సిరబోయిన మల్లేష్ యాదవ్,మాజీ వార్డు మెంబర్ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షులు జల్తార్ రాజు విజయదశమి దసరా పండుగ శుభకాంక్షలు తెలిపారు.

# చిన్ననాటి మిత్రుల చేయూత



**తరంగాలు / ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం మండలం కాట్రాపల్లి గ్రామానికి చెందిన గొట్టే శ్రీనివాస్ దంపతులు గత కొద్దీ రోజుల మృతి చెందగా అతని క్లాస్ మేట్స్ వారి పిల్లల చదువులు ఖర్చులకి ప్రతి సంవత్సరం భరించేందుకు ముందుకు వచ్చారు ఈ సంవత్సరంకు గాను 40 వేల రూపాయలు పిల్లలకు అందించారు ఈ కార్యక్రమంలో రైల్వే సర్కిల్ ఇన్స్ పేక్టర్ బుర్ర సురేష్ గౌడ్, బండారు నరేష్,వోలం సందీప్, మమత,సుజాత, రజియా, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఆనారోగ్యంతో మరణించిన బూరుగు రంగయ్య కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

**-సహాయం అందించిన మాజీ ఎంపిటిసి దుంప సుజాత వెంకటేష్ ,కేహెచ్ఛ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరీదీప్ రెడ్డి**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం రహీంఖాన్ పేట గ్రామములో బూరుగు రంగయ్య అనారోగ్యంతో చనిపోవడం జరిగింది.వారి కుటుంబానికి రహీంఖాన్ పేట మాజీ ఎంపిటిసి దుంప సుజాత వెంకటేష్ 10,000/-లు మరియు కేహేచ్ఛ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి 5000/-లు రూపాయల ఆర్థికసాయం అందించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సుదగాని లింగయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కర్రే అయిలయ్య, బూడిద మహేష్, కర్రే మల్లయ్య, దుంప యాదగిరి, దుంప శివయ్య, కర్రే శ్రీను, ఖమ్మంపాటి సోమరాజ్, బురుగు రంగయ్య, గుణగంటి శంభు లింగం, తాళ్లపల్లి సత్తయ్య, దుంప సురేష్, దుంప ప్రవీణ్, తదితరులు పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు .

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని 1988&1989 సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు దసరా పండుగ రోజున శ్రీ వెంకటేశ్వర పూర్వ విద్యార్థుల సేవాసమితి 1988-89 బ్యాచ్ వారు అధ్యక్షులు ఐటిపాముల ప్రభాకర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో చిన్ననాటి మిత్రులందరూ కలుసుకోవడం జరిగింది దసరా పండుగ సందర్భంగా అందరము కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా ఒకరినొకరు పలకరించుకుంటూ మా పిల్లల చదువులని కుటుంబం యొక్క ఆర్థిక సమస్యల గురించి గుర్తు చేసుకున్నారు శ్రీ వెంకటేశ్వర పూర్వ విద్యార్థుల సేవా సమితి ఆధ్వర్యంలో అనేక హెల్త్ క్యాంపులు పెట్టడం జరిగింది.తోటి స్నేహితులకు ఆర్థిక సాయం కూడా చేసుకుంటూ హైస్కూల్లో చదివే విద్యార్థిని,విద్యార్థులకు ప్రోత్సాక బహుమతి కూడా అందజేశాము మా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యలని పరిష్కరిస్తున్నాము.ఈ విధంగా ప్రతి సంవత్సరం దసరా సందర్భంగా 28 సంవత్సరాల నుండి కలుసుకుంటున్నాము రాజకీయ రంగాలలో కూడా రాణిస్తూ ప్రజా సమస్యలపై దృష్టి సాధిస్తున్నాము చిన్ననాటి మిత్రులు మిత్రులందరికీ ప్రత్యేక దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐటిపాముల ప్రభాకర్ గంజి చండీ ప్రసాద్ రాచకొండ పెద్ద కిష్టయ్య కొండూరు భాస్కర్ పైళ్ళ మహేందర్ రెడ్డి బొక్క మంగారెడ్డి చెరుకు జంగయ్య దేశ బోయిన సూర్యనారాయణ కే జంగయ్య మోహన్ రెడ్డి బందారపు ఆంజనేయులు పాలోజు రాజయ్య దొంతస్వామి ఎమ్మె బాలరాజ్ మార్క భగవంత కూర రవి గంజి వెంకటేశం రాచకొండ చిన్న కిష్టయ్య గంగాధర్ నరసింహ అబ్దుల్ సాదక్ కూనూరు శ్రీనివాస్ బాసెట్టి శ్రీధర్ కొమురెల్లి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విజయదశమి సందర్భంగా పల్లెపహాడ్‌లో మాదిగ దండోరా జెండా ఆవిష్కరణ

**-ముప్పై ఏండ్లుగా అలుపెరుగని పోరాటం సాగించి న్యాయం కోసం కొట్లాడి సుప్రీం కోర్టు నుండి వర్గీకరణ పట్ల అనుకూల తీర్పు సాధించాం**

**-యస్సీ వర్గీకరణ అమలు సంవత్సరంగా ఉద్యమం సాగిస్తాం**

**-కమిటీలు, కమిషన్ల పేరుతొ కాలయాపన చేయకుండా తక్షణమే యస్సీ వర్గీకరణ అమలు చేయాలి**

**-యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి మాదిగ**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్ (ఎం) మండలం పల్లెపహాడ్ గ్రామంలో విజయ దశమి సందర్భంగా వివిధ సామాజిక ,విప్లవ, రాజకీయ ఉద్యమాలలో అశువులు బాసిన అమరవీరుల స్మారకార్థం ప్రతి సంవత్సరం సామాజిక, ఉద్యమ, రాజకీయ జెండాలు గ్రామంలో ఎగుర వేయడం జరుగుతుంది.అందులో భాగంగా ఎమ్మార్పియాస్ వ్యవస్థపాక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుస్తున్న మాదిగ దండోరా (ఎమ్మార్పియాస్ ) పల్లే పహాడ్ గ్రామ శాఖ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ ముప్పై ఏండ్లుగా మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో యస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసి న్యాయం కోసం కొట్లాడి అత్యున్నత సుప్రీం కోర్టు నుండి వర్గీకరణ పట్ల అనుకూల తీర్పు సాధించాం అని తక్షణమే తెలంగాణలో యస్సీ వర్గీకరణ అమలు చేయాలనీ కమిటీలు, కమిషన్లతో కాలాయాపన చేయొద్దని వర్గీకరణ అమలు అయ్యేదాకా ఎంపిక పరీక్షల, ఉద్యోగాల భర్తీ నిలుపుదల చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, యం ఆర్ పీ యస్, యం యస్ పీ మండల, గ్రామ శాఖ నాయకులు పందుల భిక్షపతి మాదిగ,



శ్రీరాములు మాదిగ, గజ్జెల్లి పవన్ మాదిగ,జీడీ ఎలందర్ మాదిగ,గజ్జెల్లి శంకర్ మాదిగ, యాదగిరి మాదిగ, పరుశరామ్ మాదిగ, చంద్రయ్య మాదిగ, మహేష్ మాదిగ, క్రాంతి మాదిగ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సారగండ్ల గూడెం బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు పదవి వదిలి కాంగ్రెసు పార్టీలో చేరిక



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సారంగడ్లగూడెం గ్రామ పంచాయతీకి చెందిన బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాల్వల వెంకటేష్ ఆదివారం రోజు ఆలేరు ఎంఎల్ఏ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సోదరుడు బీర్ల శంకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీర్ల శంకర్ కాంగ్రెసు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తవిటి నర్సిరెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు సారగండ్ల నరేష్, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి,సారంగండ్ల వెంకటేష్,లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కల్వలలో ఘనంగా విజయదశమి ఉత్సవాలు

**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**



కేసముద్రం మండలంలో కల్వల గ్రామంలో శనివారం విజయదశమి ని పురస్కరించుకుని భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రావణ వధ కార్యక్రమం నిర్వహించారు.భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాడబోయిన శ్రీశైలం,గ్రామ అధ్యక్షుడు చెక్కల కట్టయ్య,నాయకులు మాచర్ల వీరస్వామి,ఏదునూరి శ్రీనివాస్,ముప్ప పెద్ద రవి తదితరులు రావణుడి విగ్రహానికి నిప్పంటించారు.చెడు పై మంచి సాధించిన విజయానికి సంకేతంగా రావణ వధ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కాంగ్రెస్ గ్రామాద్యక్షుడు గండి శ్రీనివాస్,బిఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు లింగాల పిచ్చయ్య,భవన నిర్మాణ కార్మికులు కన్నెబోయిన వెంకటస్వామి, గ్రామ కోశాధికారి భాష, కూన మల్లేశం,కృష్ణ,ముప్ప వీరయ్య,నాగేందర్,దామోదర్,మాచర్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మలో పాల్గొన్న బిజెపి శ్రేణులు

**-బిజెపి జిల్లా అధ్యక్షులు భాస్కర్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏ లె చంద్రశేఖర్**

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల పార్టీ అధ్యక్షుడి తల్లి దశదినకర్మలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు భాస్కర్.ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కాన్సిల్ సభ్యులు ఏలే చంద్రశేఖర్, దంతూరి సత్తయ్య,రాచకొండ కృష్ణ,పాక పుల్లయ్య,మాజీ ఉప సర్పంచ్ మైసొల్ల మత్స్యగిరి,మండల ప్రధాన కార్యదర్శి లోడేలింగస్వామి,, మండల కార్యదర్శి మందుల నాగరాజు, వెంకటేశం, యువమోర్చా జనరల్ సెక్రెటరీ శివ,మాటూరు పెద్ద కిట్టు,ఎలిమినేటీ వెంకటేశం,గంగాధరు దయాకర్,రామ నర్సు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 18న జరిగే సిపిఎం పార్టీ మండల మహాసభను జయప్రదం చేయండి

**-సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు**



ఆదివారం రోజున కేసముద్రం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో చాగంటి కిషన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి, మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యవసరల ధరలు పెంచి ప్రజల ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రైవేటీకరణను ఆపాలని దేశంలో నీ నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించాలని అన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని, అట్టి బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, హైడ్రా పేరుతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. ఈనెల 18న కేసముద్రం మండల కేంద్రంలోని హరిహర గార్డెన్ లో జరిగే సిపిఎం పార్టీ మండల మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు తాడబోయిన శ్రీశైలం, అల్పుగొండ సావిత్ర, గొడిషాల వెంకన్న, సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు, పాల్గొన్నారు.

## వాలీబాల్ కోచ్ సట్ల బిక్షపతికి లయన్స్ క్లబ్ చేయూత

**-క్రీడా నైపుణ్యం తో ఎంతో మందికి ఉపాధి కల్పించిన కోచ్ బిక్షపతి**

**-మామిడి అశోక్**

**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**



ఇనుగుర్తి మండలం కేంద్రంలో వాలీబాల్ క్రీడ తో ఎంతో మందికి ఉపాధి కల్పించి అంతర్జాతీయ స్థాయి కి ఎదిగేట్లు చేయడమంటే గుర్తొచ్చేది కందునూరి కొమురయ్య అని,అతనికి కుడి భుజంగా ఉండి ఎంతో మంది క్రీడాకారులను జాతీయ అంతర్జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలలో విజేతలుగా నిలిచేటట్టు చేసిన సట్ల బిక్షపతి,తన జీవితమంతా ఆటకే అంకితం,అలాంటి బిక్షపతి నేడు అనారోగ్యంతో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితి. నిజ జీవితంలో భార్య,పిల్లలు లేక ఒంటరి జీవితం.ఆరోగ్యం పరిస్థితి విషమించిన విషయం తెలుసుకున్న అయ్యగారి పల్లికి చెందిన లయన్స్ క్లబ్ కేసముద్రం మండల అధ్యక్షులు మామిడి అశోక్ స్వతహాగా 5,000 రూ.ఆర్థిక సహాయం చేశారు.ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థులకు క్రీడా నైపుణ్యాలు నేర్పి జీవితంలో ఉన్నత స్థాయి కి ఎదిగేలా కృషి చేశారని,భవిష్యత్తు లో కూడా లయన్స్ క్లబ్ తరుపున గాని,నా వ్యక్తిగతంగా గాని సహాయం చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కేసముద్రం మండల అధ్యక్షులు లయన్ మామిడి అశోక్,కోశాధికారి లయన్ లక్కాకుల సత్యనారాయణ,లయన్ మెంబెర్ శ్రీనివాస్ రెడ్డి,మాలోతు చిన్న మంగ్యా నాయక్,నవనందుల శ్రీనివాస్,వేముల శ్రీనివాస్,పూజారి వెంకటేశ్వర్లు,బొర్ర శ్రీనివాస్,కూటికంటి మధు లు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# ఉప్పరపల్లి గ్రామంలో 200 మంది మహిళా సోదరీ మణులతో కలిసి దుర్గామాత ప్రత్యేక పూజలో పాల్గొన్న సమ్మె గౌడ్ చిలువేరు

-శ్రీ భవాని మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమార్చన పూజలో పాల్గొన్న సమ్మి గౌడ్ చిలువేరు

-గడప గడపకు ప్రసాదం అందెలా పులిహార దాతగా చిలువేరు సమ్మి గౌడ్



**తరంగాలు /ప్రతినిధి,కే సముద్రం:**
కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామం లో శ్రీ భవాని మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బీరన్న దేవుడి ఆలయ ప్రాంగణంలోలి నిర్వహించిన దేవి శరన్నవరాత్రి 10 వ సంవత్సర ఉత్సవాల్లో భాగంగా శ్రీ దుర్గాభవాని మాతా కుంకుమార్చనపూజకు హాజరై 200 మంది మహిళా సోదరీమనులతో, కమిటీ సభ్యుల తో కలిసి దేవి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు చిలువేరు సమ్మయ్య గౌడ్...అనంతరం అమ్మవారి నవరాత్రి ఉత్చవాళ్ళో అమ్మవారికి సమర్పించినటువంటి వస్త్రాలను,కుంకుమ భరణి ని, కలషమును డ్రా పద్ధతి లో తీసి డ్రా లో గెలుపొందిన విజేతలకు అందజేశారు..ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ ఆ దుర్గామాతకు ఈ విధంగా మొక్కులు చెల్లించే అవకాశం నాకు కల్పించినందుకు ఆ జగన్మాతకు అదేవిధంగా కమిటీ సభ్యులందరికీ నా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని,ఆ తల్లి ఉప్పరపల్లి గ్రామ ప్రజలను యువతను ప్రతి ఒక్క కుటుంబాన్ని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడి సంపదలతో సంపన్నులు అయ్యే విధంగా తల్లి ఆశీర్వాదం ఉండాలని వేడుకున్నారు. అదేవిధంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మా ఆహ్వానం మేరకు పూజల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని ఆ జగన్మాత ఆశీస్సులు సమ్మయ్య గౌడ్ కి వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా ఉండాలని వారి ఆశయాలు ఆ తల్లి నెరవేర్చాలా ప్రజలందరికీ అండగా ఉండడమే కాకుండా తనను ఉన్నత స్థానం లో ఉండే విధంగా ఆ తల్లి ఆశీస్సులు ఉంటాయని అన్నారు. అదేవిధంగా అమ్మవారి కుంకుమార్చన పూజలలో వీరితోపాటు ఉప్పరపల్లి వాస్తవ్యులు, భచ్చన్నపేట మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి దివ్య-శ్రీనివాస్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలోలి కమిటీ అధ్యక్షులు జీజుల సందీప్, ఉపాధ్యక్షులు గోనె మోహన్ రెడ్డి, కోశాధికారి ఏర్పుల శ్రీనాథ్, సభ్యులు పబ్బతి ప్రశాంత్ గౌడ్, కొమ్మనబోయిన రంజిత్, సోమ మోహన్ రెడ్డి, మధుకర్ రెడ్డి, వినయ్, యనాల అశోక్, రతన్,మెండే రాకేష్ మహిళా సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.



# కామ్రేడ్ మద్దికేల ఓంకార్ 16వ వర్ధంతి సభకు కరపత్ర ఆవిష్కరణ

-ప్రస్తుత రాజకీయాలపై మచ్చపురం సభకు పిలుపు




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
ఎం సి పి ఐ (యు) నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కమ్యూనిస్ట్ ఉద్యమం వేరు తెలంగాణ విప్లవ నాయకుడు కామ్రేడ్ మద్దికేల ఓంకార్ 16వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని కరపత్ర ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ, కామ్రేడ్ ఓంకార్ పోరాట జీవితం గురించి వివరించారు. నాటి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జన్మించి, నైజాం పాలకులు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా ఆయన చేసిన నిర్దాక్షిణ్య పోరాటం తెలంగాణ విమోచన ఉద్యమంలో అమూల్యమైనది అని కొనియాడారు. మట్టయ్య మాట్లాడుతూ, కామ్రేడ్ ఓంకార్ 14వ యేటే ఆంధ్ర మహాసభలో చేరి, గిరిల్లా శిక్షణ పొంది, నైజాం పాలన మరియు భూస్వామ్య శక్తుల పైన తీవ్ర పోరాటం చేశారు. 1984 నుండి తన అమరత్వం వరకు ఎం సి పి ఐ (యు) పార్టీలో ప్రధాన పాత్ర వహించి, పార్టీ నిర్మాణంలో ముందు వరుసలో ఉన్నాడు అని గుర్తుచేశారు.అక్టోబర్ 17వ తేదీన వరంగల్ జిల్లా మచ్చపురం లో కామ్రేడ్ ఓంకార్ స్థూపం వద్ద 'ప్రస్తుత రాజకీయాలు – మార్క్సిజం, అంబేద్కర్ ఆలోచన విధానం' అనే అంశంపై నిర్వహించబోయే సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభలో పాల్గొనాలని అన్ని జిల్లాల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ (యు) నల్లగొండ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి, జిల్లా నాయకులు భరత్, కిరణ్, జ్యోతి, పద్మ, మహేష్, కార్తీక్, సందీప్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# మధుసూదనాచారికి శుభాకాంక్షలు తెలిపిన దాస్యం వినయ్ భాస్కర్



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి ఆదివారం రోజున హైదరాబాద్ లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ సిరికొండ మధుసూదనాచారిని కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించారు. అనంతరం తెలంగాణ ఉద్యమంలో, బీఆర్ఎస్ పార్టీలో,తెలంగాణ తొలి శాసనసభ స్పీకర్ గా చేసిన సేవలు కొనియాడారు. తెలంగాణ ప్రజల గొంతుకను మండలి వేదికగా బలంగా వినిపిస్తారన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ అంటే కేవలం క్యాంపస్ మాత్రమే కాదు

-ప్రతి బిడ్డకు ప్రపంచస్థాయి విద్యను అందించాలనే ప్రజా ప్రభుత్వ నిబద్ధత

-కాంగ్రెస్ నాయకులు బీపీ నాయక్ బోనకల్లు



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
తెలంగాణలోని ప్రతి బిడ్డకు ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే ప్రజా ప్రభుత్వ నిబద్ధతకు చిహ్నం,రాష్ట్రంలోని పేద విద్యార్థులకు ఉచితంగా అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించడానికి ప్రజా ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మకమైన నిర్ణయంలో భాగంగా ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్కమల్లు తో పాటు నేను మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం అత్యంత ఆనందాన్ని ఇచ్చింది.తెలంగాణ బంగారు భవిష్యత్తుకు ఈరోజు ఒక చారిత్రాత్మక ముందడుగు వేయడం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాలకు శంకుస్థాపన ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు చేయడంతో నాలో అపారమైన గర్వం, నమ్మకం ఆశను నింపింది. ఇది కేవలం భవన సముదాయం మాత్రమే కాదు,తెలంగాణలోని ప్రతి బిడ్డకు ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే ప్రజా ప్రభుత్వ నిబద్ధతకు చిహ్నం, విద్యారంగానికి అత్యధికంగా బడ్జెట్ కేటాయించడంతోపాటు,ప్రపంచ స్థాయి యూనివర్సిటీ మరియు ఒలంపిక్స్ స్థాయి నైపుణ్యాన్ని సాధించడం కోసం ఏర్పాటుచేసిన ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను.ఈ పాఠశాల యువ తేజాలను తీర్చిదిద్ది, ప్రపంచ పోటి రంగంలో రేపటి నాయకులను తీర్చిదిద్దేందుకు, అవకాశాల వెలుగుగా ఉపయోగపడుతుంది.మీరు, మేము, మనం అందరం కలిసి పిల్లలకు ప్రకాశవంతమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు.యంగ్ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్.

# పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కు ఘనంగా సన్మానం



**తరంగాలు/ పరకాల**
పరకాల మున్సిపాలిటీ పరిధిలోని పరకాల పట్టణ పరిధి సీఎస్ఐ సెంట్ పాల్స్ చర్చి కమిటీ ఆధ్వర్యంలో పరకాల వ్యవసాయ కమిటీ డైరెక్టర్ ఇటీవల ప్రమాణస్వీకారం చేసిన బొమ్మకంటి రుద్రమదేవి కి ఫాస్టేట్ చైర్మన్ వై. జాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాస్ట్రేట్ కమిటీ కలిసి ఘనంగా శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొమ్మకంటి రుద్రమదేవి మాట్లాడుతూ పరకాల వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం రైతుల సహకారంతో నా సాయి శక్తుల కృషి చేస్తూ అభివృద్ధి కోసం పాటుపడతానని ఆ దేవుని సాక్షిగా ప్రమాణం చేస్తూ వాగ్దానం చేశారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఐ సెంట్ పాల్స్ చర్చ్ ఫాదర్ వై. జాన్ ప్రమీల, గ్రూప్ సెక్రటరీ బొచ్చు జాన్సన్, డి. సైమన్ జాయ్, కమిటీ సభ్యులు దొమ్మటి బాబురావు, ఓ. ప్రేమ్ కుమార్, ఎం. కమలాకర్, ఆకునూరి పుష్ప, బొచ్చు స్వర్ణ దిలీప్, భాగ్య నాగరాజ్, సువర్ణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి, సంఘ సభ్యులందరూ పాల్గొనడం జరిగింది.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**తరంగాలు/సంగెం**
మండలంలోని ఆశాలపల్లి క్రాస్ రోడ్డు వద్ద గల గీతాంజలి ఆశ్రమ ఉన్నత పాఠశాల 2010-2011 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఆశాలపల్లి స్టేజి వద్ద గల కూచన గార్డన్ లో ఘనంగా జరిగింది. 13 సంవత్సరాల తర్వాత కలుసుకొని ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని వారి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. చిన్ననాటి తరగతి గది తీపి గుర్తులను గుర్తుకు తెచ్చుకొని అవధులు లేని సంతోషానికి గురి అయ్యారు. ఈ సందర్భంగా ఆనాటి పాఠశాల కరస్పాండెంట్ కుమారస్వామి వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులు కళ్యాణి, విజయలక్ష్మి, మహేందర్, పంచకం నర్సయ్యలను ఆహ్వానించి వారిని మెమొంటో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వినోద్ కుమార్, హరీష్, కె రాజు, కె అనిల్, శ్రవణ్, వినయ్, రజనీకాంత్, రాము, జి అనిల్, సిహెచ్ రాజు, సందీప్, వినయ్, వరుణ్, సౌజన్య, శ్వేత, స్వాతి, మౌనిక, సంధ్య, సృజన తదితరులు పాల్గొన్నారు.

# వర్షపు నీరు నిలవకుండా సాఫీగా వెళ్లే విధంగా రోడ్డు, డ్రైన్ ల నిర్మాణ పనులు ఉండాలి

-రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల

-రఘునాథపాలెం మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
వర్షపు నీరు నిలవకుండా సాఫీగా వెళ్లే విధంగా రోడ్డు,డ్రైన్ ల నిర్మాణ పనులు ఉండాలని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్, సహకార,చేనేత,జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.శుక్రవారం మంత్రి రఘునాథపాలెం మండలంలో పలు గ్రామాలలో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి, ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్.నిధులు అంచనా విలువ రూ.27 లక్షలతో పుటాని తండలో చేపట్టిన అంతర్గత (5) సి.సి.రోడ్డు నిర్మాణ పనులకు,రూ.కోటి 36 లక్షల 50 వేలతో బూడిదంపాడులో చేపట్టిన (27) సి.సి. రోడ్డు,డ్రైన్ నిర్మాణ పనులకు,రూ.10 లక్షలతో సూర్యతండలో చేపట్టిన ఒక సి.సి. రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,.. మండలంలో చేపట్టిన రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని,పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా ఆయుధ పూజ



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

విజయదశమి పండుగను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆయుధ పూజను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఐపిఎస్ ముఖ్య అతిధిగా హాజరై ఆయుధ భాండాగారం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దుర్గామాత తో పాటు ఆయుధాలకు పూజలు నిర్వహించారు.అనంతరం కార్యాలయం ఆవరణలోని శమీ వృక్షానికి పూజలు చేసి అధికారులు,సిబ్బంది కి శమీపత్రాలను అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు.చివరగా పోలీస్ కమిషనర్ యం టి విభాగంలో పోలీస్ కమిషనర్ పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం వెస్ట్ జోన్ డీసీపీ రవీందర్,అదనపు డీసీపీలు సంజీవ్,సురేష్ కుమార్,ఏసీపీలు జితేందర్ రెడ్డి,మధుసూదన్, అనంతయ్య, సురేంద్ర,ఆర్.ఐలు స్పర్జన్ రాజ్,శ్రీనివాస్,శ్రీధర్, చంద్రశేఖర్,ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ సీతారెడ్డి,ఆర్.ఎస్.ఐ శ్రవణ్ తో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గన్ తో కాల్చుకొని కానిస్టేబుల్ ఆత్మహత్య

**తరంగాలు -మహబూబాబాద్**



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ శ్రీనివాస్ ఆదివారం తన గన్ తో ఆత్మహత్య చేసుకున్నాడు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబాద్ డీఎస్పీ తిరుపతిరావు కథనం ప్రకారం మహబూబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో గుడిబైన శ్రీనివాస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. గత ఐదు సంవత్సరాల నుంచి భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. శ్రీనివాస్ జిల్లా కేంద్రంలోని గోపాల్ నగర్ కాలనీలో నివసిస్తున్నాడు. మృతుని కి ఒక కొడుకు సుశాంకు, భార్య వరలక్ష్మి ఉన్నారు. కుటుంబ కలహాలతోనే శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకున్నాడని డీఎస్పీ స్పష్టం చేశారు.

## వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని కి దసరా శుభాకాంక్షలు తెలిపిన సిరిల్ లారెన్స్

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**



విజయ దశమి సందర్భంగా 47డివిజన్ కాంగ్రెస్ నాయకులు సిరిల్ లారెన్స్ వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, అల్లుడు,కూతురు విష్ణు వర్ధన్ రెడ్డి,గోదా దేవి దంపతులను కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ అమ్మ వారి ఆశీస్సులు సదా వారిపై ఉండాలి అని,నియోజకవర్గం లో అభివృద్ధి చేయాలి అని భవిష్యత్ లో ఇంకా పెద్ద పదవులు అలంకరించాలని కోరుకుంటూ శుభాకాంక్షలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో భూషపాక శ్రీనివాస్,పోగుల శ్రీనివాస్,మాతంగి స్వామి పాల్గొన్నారు.

# బి.ఆర్.భగవాన్ దాస్ కు ఘన నివాళులు అర్పించిన

**-వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

దివంగత కామ్రేడ్ బి.ఆర్.ఎస్. భగవాన్ దాస్ వర్ధంతి సందర్భంగా హన్మకొండ అశోక జంక్షన్ వద్ద ఉన్న అయన విగ్రహానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రామంలో స్థానిక కార్పోరేటర్ పోతుల శ్రీమాన్, స్టేట్ ఫైనాన్సు కమీషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,వర్ధన్నపేట శాసన సభ్యుడు కే.ఆర్ నాగరాజు,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రావు,బిఆర్. లెనిన్,ఎం.పి.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎంప్లాయిస్,గెజిటెడ్ ఆఫీసర్స్ టీచర్స్,వర్కర్స్ పెన్షనర్స్, (టిజేఇజెఏసి ) ఖమ్మం జిల్లా సమావేశం

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

ఆదివారం టిఎన్జీవోస్ భవన్ ఖమ్మం లో ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ సమావేశం కో-కన్వీనర్ కొనిదెన శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశం లోటీజీజెఏసి సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు పాల్గొని ఖమ్మం జిల్లా జేఏసీ పునర్ నిర్మాణం గురించి చర్చించారు.దానితో పాటు ఉద్యోగులకి పెండింగ్లో ఉన్న డి.ఏ.లు పిఆర్సి,హెల్త్ కార్డుల గురించి చర్చించారు. సప్లిమెంటరీ బిల్స్ 3000 కోట్లు పెండింగ్లో ఉన్నాయని పిఆర్సి ఇప్పటికే వచ్చి ఉంటే ఒక ఉద్యోగికి 20,000 సాలరీ పెరిగి ఉండేదని ఉద్యోగులకు సంబంధించి 50 సమస్యలు పెండింగ్లో ఉన్నాయి.అందులో 11 సమస్యలు ఆర్థిక పరమైనవి, మిగతావి ఆర్థికపరమైనవి,కాదు కాబట్టి వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దానితోపాటు సకల ఉద్యోగుల కుటుంబాలతో కలిసి వనభోజనాల కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో టిజె ఇజెఏసిరాష్ట్ర కమిటీ వైస్ చైర్మన్ & ఎస్.టి.యు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ సైదులు,పిఆర్టియు యూనియన్ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాయల నరసింహారావు, యుటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు జి.వి.నాగమల్లేశ్వర రావు, పి.నాగేశ్వరరావు,తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు దొడ్డ పుల్లయ్య, తెలంగాణ పిఆర్టియు అధ్యక్షులు కొమ్మినేని అనిల్ కుమార్,ఎం.సురేష్ కుమార్,పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మామునూరి రాజేష్,



గంటా రవీందర్ గవర్నమెంట్ జూనియర్ కాలేజీ లైబ్రెరియన్స్ అసోసియేషన్ నాయకులు నక్కా ప్రసాద్ బాబు,ఎల్.ఫణి కుమార్,ఆల్ పెన్షనర్స్ యూనియన్ నాయకులు గోపీచంద్ పోస్టల్ ఎంప్లాయిస్ నాయకులు పమ్మి వెంకటేశ్వరరావు బి. వీరన్న,బి. హుస్సేన్ తెలంగాణ వికలాంగుల ఉద్యోగుల సంఘం నాయకుడు మంద ఈదయ్య,తెలంగాణ గవర్నమెంట్ జూనియర్ కాలేజీ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు జి.మల్లయ్య కే.వినోద్ బాబు,పి.ప్రమీల తెలంగాణ జ్యుడీషియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు ఆర్.శ్రీనివాస్ రాజ్ ఎం.శ్రీనివాస్ రెడ్డి,అంగనవాడి టీచర్స్ నాయకురాలు సామినేని భవాని,ఉల్లంగి పద్మ,తెలంగాణ పంచాయతీ రాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల అసోసియేషన్ నాయకులు ఎండి.పాషా తుపాకుల కాశయ్య, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మేకల మల్లికార్జున్ పిట్టల మల్లయ్య గోపాలమిత్ర అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు వెంకటేశ్వర్లు,డి. శేషగిరిరావు తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు జి.బిక్కు,కే.వెంకటరమణ తెలంగాణ హియరింగ్ హ్యాండీక్యాప్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.అఫ్రోజ్ బేగ్ ఎండి.రహీం టీఎన్జీవోస్ నాయకులు జడ్.ఎస్. జైపాల్,గంగవరపు బాలకృష్ణ,గుంటుపల్లి శ్రీనివాసరావు,ప్రకాష్ ఎర్ర రమేష్, వల్లపు వెంకన్న ,తాళ్లూరి శ్రీకాంత్ రుక్మారావు,పెద్దినేని రాధాకృష్ణ, జాబిసెట్టి శ్రీనివాసరావు, నరసింహారావు, విజయ్, ప్రభాకరాచారి ,పెద్దినేని శ్రీనివాసరావు, రమేష్, ముఖీధ్, రవికుమార్ రవిచంద్ర, శంకర్, అస్లమ్ మొదలగువారు పాల్గొన్నారు.

# అత్యాధునిక వైద్య పరికరాలతో లూమినిస్ హాస్పిటల్

**-ప్రారంభించిన నాయిని రాజేందర్ రెడ్డి**

**-ముఖ్య అతిథులుగా పశ్చిమ ఎమ్మెల్యే నాయిని,డాక్టర్ ఎస్. శాంతకుమారి**

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

హనుమకొండ సుబేదారిలో అత్యాధునిక వైద్య పరికరాలతో నూతనంగా లుమినిస్ హాస్పిటల్ ను విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. హాస్పిటల్ ప్రాంగణంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ కే.కరుణాకర్ రెడ్డి,డాక్టర్ బి సంధ్యారాణి మీడియా మిత్రులతో మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన,నాణ్యమైన వైద్యాన్ని



అందించేందుకు నూతనంగా లుమినిస్ హాస్పిటల్ ను దసరా పర్వదినాన హాస్పిటల్ ను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,డాక్టర్ ఎస్. శాంతకుమారి ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం లో డాక్టర్ కుందూరు రుత్విక,డాక్టర్ పెండ్యాల వెంకట కృష్ణా రెడ్డి,డాక్టర్ కె. లక్ష్మీనరసిం హారెడ్డి, తో పాటుగా డాక్టర్ కే. సుధాకర్ రెడ్డి,డాక్టర్ పి. నరసింహ రెడ్డి,డాక్టర్ సతీష్ చంద్ర,డాక్టర్ దొడ్డ రమేష్,డాక్టర్ సుదీప్,డాక్టర్ వై మంజుల,డాక్టర్ కే రాధిక,డాక్టర్ రాము తదితరులు పాల్గొన్నారు.ఎలాంటి వ్యాధులను అయినా హైదరాబాద్ కు వెళ్లకుండా వరంగల్ లోనే నాణ్యమైన చికిత్సను అందించేందుకు నిష్ణాతులైన డాక్టర్లు లుమినిస్ హాస్పిటల్ లో 24 గంటలు అందుబాటులో ఉంటారని కే కరుణాకర్ రెడ్డి,డాక్టర్ సంధ్యారాణి తెలిపారు.

## దసరా ఉత్సవాలలో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జంగా రాఘవరెడ్డి


**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**



మడికొండ రామలీల మైదానం లో దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 12 వ రావణాసుర వధ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు,తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే,చైర్మన్ లకు శాలువా కప్పి షీల్డ్ ప్రధానం చేశారు.రావణ వధ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఉత్సవ కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే చైర్మన్ శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ....ఈ దసరా మీ జీవితంలో పూర్తి ఆనందాన్ని,విజయాన్ని అందించాలని అలాగే పాడి పంటలతో,ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో,సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతం అన్నారు. అందరిపై దుర్గామాత ఆశీస్సులు ఉండాలని మన ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలియజేస్తూ ప్రతి ఒక్కరికి పేరుపేరునా దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతూ ఈ విజయదశమి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అద్భుతమైన విజయాలను ప్రసాదించాలని దుర్గామాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరి జీవితాలలో వెలుగులు నింపాలని మనసారా కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా డివిజన్ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ రైతులకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర కల్పించాలి

**-రైతు సదస్సులో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా అశ్వరావుపేట :**

పామాయిల్ కు కేంద్ర ప్రభుత్వం తక్షణం మద్దతు ధర కల్పించాలని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.అశ్వారావుపేటలో శనివారం జరిగిన పామాయిల్ రైతుల సదస్సులో మంత్రులు భట్టి విక్రమార్క,పొంగులేటి శ్రీనివాసరెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన శాసనసభ్యులు,వివిధ కార్పొరేషన్ చైర్మన్లు,అధికారులతో పాటు కొత్వాల పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొత్వాల ను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సన్మానించారు.కొత్వాల మాట్లాడుతూ అశ్వారావుపేట కేంద్రంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే పామాయిల్ పండించే రైతులు ఎక్కువగా వున్నారని,వారికి కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర పెంచి,వారిని ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే హన్మంతరావు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై.వెంకటేశ్వర్లు, చౌగాని పాపారావు,తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలి



**యాచారం , తరంగాలు**
విజయదశమి సందర్భంగా వేద పండితుల ప్రవీణ్ కుమార్ శర్మ మంత్రోచ్ఛరణల మధ్య వాహన, శమీ పూజలు నిర్వహించారు. తక్కలపల్లి SRH ఫౌల్ట్రీ ఫామ్ లో దసరా ఉత్సవాల ఘనంగా నిర్వహించారు జమ్మి చెట్టు వద్ద పూజ కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం ఒకరికొకరు జమ్మి ఆకు పట్టుకొని ఆలింగనం చేసుకొని విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## వెల్దండలో ఘనంగా దసరా వేడుకలు



**వెల్దండ తరంగాలు**
నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండల కేంద్రంలో దసరా వేడుకలను గ్రామ ప్రజలు, మహిళలు ఘనంగా జరిపారు. గ్రామ పంచాయతీ ఆవరణలో మాజీ సర్పంచ్ ఎన్నం భూపతి రెడ్డి కొబ్బరికాయ కొట్టి వేడుకలను ప్రారంభించారు. గ్రామ మహిళలు బతుకమ్మ ఆటలాడుతూ గ్రామస్తులను ఉత్తేజపరిచారు. మహిళలు అందరూ ఊరేగింపుగా వెళ్లి బతుకమ్మలను చెరువులో వదిలారు. అనంతరం ఊరేగింపుగా బోయ బండ దగ్గర ఉన్న జమ్మి చెట్టు దగ్గరికి వెళ్లి, భూపతి రెడ్డి జమ్మి చెట్టు దగ్గర కొబ్బరికాయ కొట్టి పూజ చేశారు. ఈ వేడుకల్లో సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ నిరంజన్, కాషారపు వెంకటయ్య, ప్రభాకర్, కృష్ణయ్య, ఎర్ర శీను, మట్ట నిరంజన్ గౌడ్, శీను ముదిరాజ్, జంగిల్ యాదగిరి, ప్రవీణు, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు

## భక్తి శ్రద్ధలతో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు

**వెల్దండ, తరంగాలు**
చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో వెల్దండ మండల కేంద్రంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మూడో తారీఖు నాడు దుర్గామాతను ప్రతిష్టించారు. గ్రామ ప్రజలుఈ ఉత్సవాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా, అన్నదాన కార్యక్రమాలు దసరా అనంతరం నిర్వాహకులు నిమర్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ కొబ్బరికాయ కొట్టి ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామస్తులంతా భక్తిశ్రద్ధలతో, ఆటపాటలతో పాల్గొన్నారు.



## వైభవంగా దుర్గామాత నిమర్జనం



**వెల్దండ, తరంగాలు**
జైశ్రీరామ్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత నిమర్జనం ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ నవరాత్రి ఉత్సవాల్లో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జైశ్రీరామ్ యూత్ కమిటీ సభ్యులు దేవేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, బాదేపల్లి కొండల్, అరుణ్, మధు సాయి, నితీష్ రెడ్డి, ప్రశాంతు, నాగరాజు, శంకర్, మనీష్ తదితరులు పాల్గొన్నారు. మండల ప్రజలు భక్తి శ్రద్ధలతో ఊరేగింపులో పాల్గొని ఆటపాటలతో ఊరేగిస్తూ, కొండకత్వ దగ్గర చెరువులో నిమజ్జనం చేశారు.

## ఘనంగా అమ్మవారి శోభాయాత్ర



**ఆమనగల్లు తరంగాలు**
దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకొని ఆమనగల్లు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో కొలువుదీరిన దుర్గామాత భక్తుల చేత విశేష పూజలందుకొని తొమ్మిది రోజులు తొమ్మిది అవతారాల్లో భక్తులకు దర్శనమిచ్చింది. అనంతరం ఆమనగల్లు పట్టణంలో ఆదివారం నాడు ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. శోభాయాత్రలో భాగంగా అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం పట్టణ వీధులలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి


**-టీ సీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్**



-అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సభ్యులు, నాయకులు

**కడ్తాల్, తరంగాలు**
మైసిగండి మైసమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి ఒక్కరు దైవమార్గాన్ని అనుసరిస్తే కుటుంబంలో, సమా జంలో సుఖ శాంతులు విరజిల్లుతాయని టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అమ్మవార్లను భక్తితో పూజించి కొలిస్తే ఆ ఇంట్లో సుఖ శాంతులతో పాటు అష్టయిష్వర్యాలు సమకూరుతాయని ఆయన పేర్కొన్నారు. కడ్తాల్ మండల పరిధిలోని శ్రీ మైసిగండి మైసమ్మ దేవాలయంలో దసరా ఉత్సవాలను పురస్కరించుకొని పంచా మృతాలను టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సభ్యులు తీసుకొచ్చి అమ్మవారికి క్షీరాభిషేకం, అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సమాజ శాంతిని కాంక్షించి ప్రజలంతా భక్తి భావంతోముందుకు సాగాలని ఆయన సూచించారు. సుఖమయమైన జీవితాన్ని మానవులు అలవర్చుకోవాలని, అలాంటి జీవితం ఒక్క అధ్యాత్మిక శక్తి ద్వారానే లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఆలయంలో అమ్మవారికి క్షీరాభిషేకం చేసిన టీసీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్ ను ఆలయ అర్చకులు శాలువాలతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేసి అమ్మ వారి జ్ఞాపికను బహుకరించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు నాయకులు శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సభ్యులు అయిళ్ల లక్ష్మమ్మ, అయిళ్ల పద్మశ్రీ. సురేష్, రాజు, ప్రవీణ్, కరుశ్రీ, ఉమాదేవి, రేణుకాదేవి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యట నరసింహ, బిచ్చ నాయక్, రమణారెడ్డి, జోహార్ లాల్, శేఖర్ గౌడ్, కూమార్ గౌడ్, అభి, ప్రధాన అర్చకులు బిచ్చా నాయక్, మాధారం యాదగిరి, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఊరేగింపులో కారు భీభత్సం




**ఆమనగల్లు, తరంగాలు**
ఆమనగల్లు పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలోనిర్వహించిన అమ్మవారి ఊరేగింపు కార్యక్రమంలో ప్రమాదం చోటుచేసుకుంది. అమ్మవారి ఊరేగింపులో కారు బీభత్సం సృష్టించింది. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వారి ఊరేగింపు కార్యక్రమం జరుగుతున్న క్రమంలో అటుగా వస్తున్న బ్రెజ్జా కారు మొదట ఒక ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి ఆపై అమ్మవారి ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తుల పైకి దూసుకెళ్లింది. ఈ సంఘటనలో ఆర్యవైశ్య సంఘం నాయకులు బిక్కుమాండ్ల

## శమీ పూజలో క్యామ మల్లేష్

**-శ్రీను కాలు విరిగినట్టు సమా కావాల్సి ఉంది.**



**ఇబ్రహీంపట్నం ,తరంగాలు**
విజయదశమి శుభ సందర్భంగా తమ స్వగ్రామం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ శేరిగూడ గ్రామంలో తమ వ్యవసాయ క్షేత్రంలో BRS పార్టీ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్ కుటుంబ సభ్యులతో కలిసి ఆయుధ పూజ & జమ్మి చెట్టుకు శమీ పూజ నిర్వహించారు..ఈ సందర్భంగా క్యామ మల్లేష్ మాట్లాడుతూ... ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ కి హర్యానా గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ రాక

**-దశమి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా బిజెపి ప్రధాన వై శ్రీధర్**



**రాజేంద్ర నగర్ తరంగాలు**
హర్యానా గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ విజయ దశమి సందర్భంగా ప్రతీ సంవత్సరం మాదిరిగా ఎగ్జిబిషన్ గ్రౌండ్ నాంపల్లి లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధాన వై శ్రీధర్. జిల్లా కార్యదర్శి ఎం కొమరయ్య కలసి విజయ దశమి శుభాకాంక్షలు తెలియ చేయటం జరిగినది.

## మాజీ ఎమ్మెల్యే చల్లా పరామర్శ...



**తరంగాలు/ ఆత్మకూరు**
ఆత్మకూరు మండలం పెద్దాపూర్, పెంచికాలపేట, హౌజ్ బుజుర్గ్, తిరుమలగిరి గ్రామాలలో ఇటీవలే వివిధ కారణాలతో మృతిచెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుల మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తల కుటుంబాలను అన్ని విధాల అండగా ఉండి ఆదుకుంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.

**మృతుల వివరాలు:**
పెద్దాపూర్ గ్రామంలో.. లకిడే రాజమల్లాజి, జిల్లపెల్లి సాయమ్మ, పెంచికలపేటలో గ్రామంలో... మందపెల్లి చిరంజీవి, హౌజ్ బుజర్గ్ గ్రామంలో నీలం స్రవంతి, తిరుమలగిరి గ్రామంలో కాట్రేవుల సాంబమూర్తి. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

## జ్యోతిరావు పూలే విగ్రహ ధ్వంసాన్ని ఖండిస్తూ నిరసన

**-పూలే యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ తాడిశెట్టి క్రాంతికుమార్**




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
దేశాయిపేటలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని కొంతమంది దుండగులు ధ్వంసం చేయడం జరిగింది,గతంలో కూడా ఇలాంటి దుశ్చర్యకు పాల్పడిన టువంటి దుండగులను పోలీసులు పట్టుకొని చర్యలు తీసుకుని ఉంటే,ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేదని మరొకసారి బహుజనుల ఆత్మగౌరవం అయినటువంటి జ్యోతిరావు పూలే విగ్రహ ధ్వంసాన్ని తీవ్రంగా ఖండిస్తూ నేడు ఆ ప్రాంతాన్ని పర్యటించి నిరసన కార్యక్రమం చేపడతామని పత్రికా ప్రకటన చేసిన తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ తాడిశెట్టి క్రాంతి కుమార్ ఈ కార్యక్రమంలో కొండి కృష్ణ గౌడ్,అనిశెట్టి సాయి తేజ,నలబోలా అమరేందర్,మామిడి రాకేష్,నలబోలా రవికుమార్,నలబోలా సంజయ్, నారాయణగిరి రాజు,పెద్దోజు వెంకట చారి తదితరులు ఉన్నారు.